Tel Tel - 20684

మన

ప్రజా అక్షరం

ప్రతి అక్షరం... ప్రజల పక్షం...

TELUGU DAILY NEWS PAPER

తెలుగు దినపత్రిక

సంపుటి : 3 సంచిక : 224

ఆదివారం అక్టోబర్ 18 2026 - పేజీలు - 8

PUBLISHED FROM HYDERABAD RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, VIJAYAVADA, VISHAKAPATNAM, TIRUPATHI



వయసు ఆధారిత ఆంక్షలు వద్దు

పిల్లల భద్రత, ఇంటర్నెట్ స్వేచ్ఛ రెండూ ముఖ్యమే: సుప్రీంకోర్టు

ఆన్‌లైన్ వేధింపుల నివారణకు కఠిన నిబంధనలు అమలు చేయాలి



రష్యా చమురుపై ఆంక్షలు ఎత్తివేసిన ట్రంప్

- భారత్, చైనాలకు ఊరట..

ఉక్రెయిన్ తీవ్ర ఆగ్రహం





బంగ్లాదేశ్ రిసార్టులో ఘోర అగ్నిప్రమాదం

- 10 మంది మృతి.. 9 మందికి గాయాలు
- మరికొందరి ఆచూకీ గల్లంతు

ఢాకా,అక్టోబర్ 17 :బంగ్లాదేశ్‌లోని ప్ర ముఖ పర్యాటక ప్రాంతం కాక్స్ బజార్‌లో ఘోర అగ్నిప్ర మా దం చోటుచేసుకుంది. ఇనానీ ప్రాంతంలోని పటువార్‌టెక్ బీచ్ సమీపంలో ఉన్న ఓ సముద్రతీర విడిది కేంద్రంలో శనివారం తెల్లవారుజామున మంటలు చెలరేగడంతో 10 మంది

మిగతా2లో...

రైతుల భూమికి భరోసా.. సాగునీటి ప్రాజెక్టుకు కొత్త ప్రతిపాదనలు!

● సీఎం రేవంత్‌రెడ్డితో మంత్రి తుమ్మల భేటీ ● పైపుల కాలువలతో 9,767 ఎకరాల భూమి ఆదా.. రూ.2,148 కోట్ల వ్యయం తగ్గించే అవకాశం



హైదరాబాద్,అక్టోబర్ 17 :రైతుల భూములను కాపాడటంతో పాటు సాగునీటి ప్రాజెక్టుల వ్యయాన్ని తగ్గించడం, ఆయిల్‌పామ్ తోటల్లో విద్యుత్తు ప్రమాదాలను నివారించడం లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రతిపాదనలు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పలు లేఖలు అందజేసి, సీతారామ ఎత్తిపోతల పథకంలో సాధ్యమైన ప్రాంతాల్లో పైపుల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. రూ.2,148 కోట్ల వరకు ఆదాసీతారామ ప్రాజెక్టు పంపిణీ కాలువలను పైపుల వ్యవస్థగా మార్చితే సుమారు 9,767 ఎకరాల భూమి ఆదా కావడంతో పాటు భూసేకరణ వ్యయంలో

మిగతా2లో...



విద్యార్థినులపై పోలీసుల దౌర్జన్యం సిగ్గుచేటు

- ప్రశ్నించే గొంతులను అణచివేసే కుట్ర జరుగుతోంది: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,అక్టోబర్ 17 : ప్రజాస్వామ్యం కోసం గొంతెత్తిన విద్యార్థినులపై ఢిల్లీ పోలీసులు దౌర్జన్యానికి పాల్పడటం సిగ్గుచేటని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విమర్శించారు. విద్యార్థులను

మిగతా2లో...



గోదావరి – కావేరి అనుసంధానం ముసుగులో మరో కుట్ర!

తెలంగాణ జల హక్కులకు ముప్పు కలిగించే ప్రయత్నాలు: హరీశ్‌రావు ఆందోళన

హైదరాబాద్,అక్టోబర్ 17 :గోదావరికావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టు పేరుతో తెలంగాణ నీటి ప్రయోజనాలకు నష్టం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం ప్రాజెక్టు మార్గాన్ని పోలవరం వైపు మళ్లించే ప్రయత్నం చేస్తోందని

మిగతా2లో...



ప్రకృతి ఆరాధనే బతుకమ్మ

- తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతీక: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్ 17 : తెలంగాణ ఆడపడుచులకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆడపడుచులంతా బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సీఎం ఆకాంక్షించారు. తెలంగాణ అస్తిత్వాన్ని

మిగతా2లో...

పర్యాటక కేంద్రంగా ఎల్లమ్మ చెరువు

హుస్నాబాద్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

గాజు వంతెన, గుట్టను పర్యాటక ప్రాంతాలుగా

తీర్చిదిద్దుతాం: మంత్రి పొన్నం ప్రభాకర్





2లో

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

వయసు ఆధారిత ఆంక్షలు వద్దు

న్యూఢిల్లీ,అక్టోబర్ 17 : ఇంటర్నెట్ వినియోగించుకునే హక్కు పెద్దలతో పాటు పిల్లలకూ ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వయసును ప్రాతిపదికగా తీసుకుని ఇంటర్నెట్ వినియోగంపై పూర్తిస్థాయి ఆంక్షలు విధించడం సమంజసం కాదని పేర్కొంది. ఇలాంటి పరిమితుల వల్ల పిల్లలు రహస్యంగా ఇంటర్నెట్‌ను వినియోగించే ప్రమాదం ఉందని, ఆన్‌లైన్‌లో వేధింపులు లేదా బెదిరింపులు ఎదురైనా తల్లిదండ్రులకు చెప్పేందుకు వెనుకాడే అవకాశం ఉందని అభిప్రాయపడింది.జస్టిస్ జె.బి. పార్థీవాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఇంటర్నెట్ సృజనాత్మక వ్యక్తీకరణకు, సమాచార మార్పిడికి, విద్యాభ్యాసానికి ఉపయోగపడుతుందని పేర్కొంది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని పిల్లలకు, ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారులకు ఆన్‌లైన్ వేదికలు ఎంతో సహాయపడుతున్నాయని తెలిపింది. అదే సమయంలో పిల్లలను ఆన్‌లైన్ లైంగిక వేధింపుల నుంచి రక్షించాల్సిన అవసరాన్ని ధర్మాసనం గుర్తుచే సింది. హానికరమైన సమాచారాన్ని గుర్తించి తొలగించడంలో సామాజిక మాధ్యమ వేదికలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించింది. పిల్లల ఖాతాల భద్రత కోసం ప్రత్యేకంగా 'బాలల భద్రతా విధానం' ప్రవేశపె ట్టడం మంచిదని అభిప్రాయ పడింది. చిన్నా రులకు ఇంటర్నెట్ సదుపాయాన్ని పూర్తిగా నిరాకరించడం కాకుండా, వారి భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రానికి సూచించింది. సురక్షితమైన డిజి టల్ వాతావరణం కల్పించేందుకు సామాజిక మాధ్య మాల్లో లైంగిక వేధిం పులకు సంబంధించిన సమా చారాన్ని తొలగిం చేలా కఠిన నిబంధనలు అమలు చేయాలని పేర్కొంది.

పర్యాటక కేంద్రంగా ఎల్లమ్మ చెరువు

సిద్దిపేట,అక్టోబర్ 17 : హుస్నాబాద్ పట్టణంలోని చారిత్రక ఎల్లమ్మ చెరువును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. చెరువుతో పాటు గాజు వంతెన, సమీపంలోని గుట్టను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఎల్లమ్మ చెరువు వద్ద చేపట్టిన సుందరీకరణ పనులు, పండుగ ఏర్పాట్లను మంత్రి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. పండుగకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.హుస్నాబాద్ నియోజకవర్గాన్ని పర్యాటకం, విద్య, వైద్యం, క్రీడలు, రహదారులు, సాగునీటి రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. పట్టణానికి కబడ్డీ అకాడమీతో పాటు ఈత కొలను కూడా మంజూరైనట్లు చెప్పారు.2007లో శంకుస్థాపన చేసిన గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన అడ్డంకులు తొలగిపోయాయని, ప్రస్తుతం కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ జరుగుతోందని వివరించారు. ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి వెల్లడించారు.ఎల్లమ్మ చెరువు అభివృద్ధితో హుస్నాబాద్ ప్రాంతానికి పర్యాటకంగా మరింత గుర్తింపు రావడంతో పాటు స్థానికంగా ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఆరోగ్యంపై దృష్టి సారించాలి.. క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలి: మంత్రి శ్రీధర్‌బాబు

వరంగల్‌ను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం.. త్వరలో విమానాశ్రయం, హనుమకొండలో ఐటీ టవర్



హనుమకొండ,అక్టోబర్ 17 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. వ్యాయామం, క్రీడలు, ధ్యానం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పొందవచ్చని తెలిపారు.నాయిని విశాల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రై సిటీస్ హాఫ్ మారథాన్ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. జాతీయ సాంకేతిక విద్యాసంస్థ నుంచి హయగ్రీవాచారి మైదానం వరకు జరిగిన ఈ పరుగులో 5, 10, 21 కిలోమీటర్ల విభాగాలను ఏర్పాటు చేశారు. యువతలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా వరంగల్ నిలుస్తోందని శ్రీధర్‌బాబు అన్నారు. వరంగల్‌ను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. త్వరలో వరంగల్ విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని, హనుమకొండలో ఐటీ టవర్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను గుర్తించి, యువతకు తగిన అవకాశాలు కల్పించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతుల భూమికి భరోసా.. సాగునీటి ప్రాజెక్టుకు కొత్త ప్రతిపాదనలు!

(మొదటి పేజీ తరువాయి)

రూ.2,148.74 కోట్ల వరకు తగ్గింపు సాధ్యమవుతుందని మంత్రి అంచనా వివరించారు. ఈ పథకం ద్వారా మొత్తం 6.74 లక్షల ఎకరాలకు సాగునీటి ప్రయోజనం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. భూముల సేకరణతో రైతులకు ఇబ్బందులు కలగకుండా, పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.**ఆయిల్‌పామ్ తోటల్లో విద్యుత్తు ప్రమాదాల నివారణ**ఆయిల్‌పామ్ చెట్ల ఆకులు, కొమ్మలు విద్యుత్తు తీగలకు తగలడం వల్ల సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు ఏర్పడుతున్నాయని మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 11 కేవీ విద్యుత్తు లైన్లకు కవర్డ్ కండక్టర్లు, అవసరమైన చోట తక్కువ వోల్టేజీ లైన్లకు ప్రత్యేక కేబుళ్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కొత్త, పాత తోటల్లో దశలవారీగా మార్పులు చేపట్టేందుకు రాష్ట్రస్థాయి ఉమ్మడి విధానం రూపొందించాలని కోరారు.**దుమ్ముగూడెం వద్ద నీటి నిల్వకు చర్యలు**దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద ఇసుక బస్తాలతో తాత్కాలికంగా నీటిని నిల్వ చేసి సుమారు ఒక టీఎంసీ నీటిని వినియోగించుకునే అవకాశాన్ని మంత్రి వివరించారు. సుమారు రూ.30 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టవచ్చని తెలిపారు. దీనివల్ల సాగు, తాగునీటి అవసరాలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. **ఖమ్మం అభివృద్ధికి నిధులు కోరిన మంత్రి**ఖమ్మం నగరంలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ, తాగునీటి పథకాలకు సంబంధించిన నివేదికలను ఆమోదించి నిధులు విడుదల చేయాలని మంత్రి కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే యాతాలకుంట టన్నెల్ పనులను త్వరగా పూర్తి చేసి సత్తుపల్లి, వేంసూరు, అశ్వారావుపేట, దమ్మపేట ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించాలని కోరారు.

నీరు, విద్యుత్ పొదుపుగా వినియోగించాలి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ, గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చలి తీవ్రంగా ఉండేదని, ప్రస్తుతం అందుకు భిన్నంగా వాతావరణ పరిస్థితులు మారుతున్నాయని తెలిపారు. ఒకప్పుడు చలి నుంచి రక్షించుకునేందుకు జాగ్రత్తలు తీసుకునేవారని, ప్రస్తుతం వేడి నుంచి కాపాడుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.వాతావరణంలో వస్తున్న మార్పులు ప్రజల జీవన విధానంపై ప్రభావం చూపుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో నీరు, విద్యుత్ వంటి కీలక వనరులను బాధ్యతాయుతంగా వినియోగించడం అవసరమని తెలిపారు.రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ అవసరం 20 వేల మెగావాటాలకు చేరిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు విద్యుత్‌ను అనవసరంగా వినియోగించకుండా పొదుపు చర్యలు పాటించాలని సూచించారు. నీటిని కూడా వృథా చేయకుండా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని వినియోగించాలని పిలుపునిచ్చారు.

క్లిష్ట పరిస్థితుల్లో బీజేపీకి విదేశీ నినాదమే ఆధారం!

హైదరాబాద్, అక్టోబర్ 17 : క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడల్లా విదేశీ అంశాలను తెరపైకి తీసుకురావడం బీజేపీకి అలవాటుగా మారిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. గత పదమూడేళ్లుగా ఇదే ధోరణి కొనసాగుతోందని, ప్రస్తుతం బంగ్లాదేశ్ అంశాన్ని కూడా అదే విధంగా ప్రస్తావిస్తున్నారని ఆరోపించారు.శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ వృత్తి నిపుణుల విభాగం అధ్యక్షుడు మధు యాష్కీలతో కలిసి మహేశ్‌కుమార్ గౌడ్ విలేకరులతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో దేశంలోని ఏ వర్గానికీ న్యాయం జరగలేదని ఆయన విమర్శించారు. దేశభక్తి గురించి మాట్లాడే బీజేపీ నాయకులు భారత భూభాగంలోకి చైనా చొచ్చుకొచ్చినప్పుడు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.**ఎన్నికల సంఘంపై విమర్శలు**ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్‌కుమార్ నియామకం కోసం కేంద్ర ప్రభుత్వం నియామక వ్యవస్థలో మార్పులు చేసిందని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. రాజ్యాంగ వ్యవస్థలను బలహీనపరుస్తున్న కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘాన్ని ఉపయోగించుకుని మైనారిటీలు, గిరిజనులు, లౌకికవాదుల ఓట్లను తొలగిస్తోందని విమర్శించారు.తెలంగాణలోనే 27 శాతం ఓట్లు తొలగించారని ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్రలో ఎన్నికల ఫలితాల్లో మూడు నెలల వ్యవధిలో గణనీయమైన మార్పు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.

బంగ్లాదేశ్ రిసార్టులో ఘోర అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణాలు కోల్పోగా, మరో తొమ్మిది మంది గాయపడ్డారు. మరికొందరి ఆచూకీ తెలియకపోవడంతో ఆందోళన నెలకొంది.మంటలు వేగంగా వ్యాపించడంతో మూడు అంతస్తుల కలప భవనం పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదం జరిగిన సమయంలో అక్కడ సుమారు 30 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొందరు ప్రాణాలతో బయటపడగా, మిగతావారి పరిస్థితిపై స్పష్టత రావాల్సి ఉంది.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను గుర్తించేందుకు అవసరమైన నమూనాలను సేకరించనున్నట్లు అధికారులు వెల్లడించారు.అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. వంటగదిలో మంటలు చెలరేగడం లేదా విద్యుత్ లోపం కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నప్పటికీ, దర్యాప్తు పూర్తయ్యే వరకు నిర్ధారణకు రాలేమని అధికారులు తెలిపారు.

విద్యార్థినులపై పోలీసుల దౌర్జన్యం సిగ్గుచేటు

(మొదటి పేజీ తరువాయి)

భయభ్రాంతులకు గురిచేసి, వారు మరోసారి ప్రశ్నించకుండా చేయడమే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు.విద్యార్థులతో మాట్లాడిన సందర్భంగా వారు వెల్లడించిన విషయాలను రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పంచుకున్నారు. పోలీసుల దాడుల్లో తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, దుస్తులు లాగడం, శరీరంలోని వ్యక్తిగత భాగాలను తాకడం వంటి చర్యలకు పాల్పడ్డారని బాధిత విద్యార్థినులు తనకు చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రాహుల్ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను ఉద్దేశించి విమర్శలు చేశారు. యువత, మహిళలపై పోలీసుల హింస ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు.ఈ ఘటనపై సంబంధిత పోలీసులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. అయితే, విద్యార్థినులు చేసిన ఆరోపణలపై అధికారికంగా వెలువడే వివరాలు, దర్యాప్తు ఫలితాలు కీలకం కానున్నాయి.

ప్రకృతి ఆరాధనే బతుకమ్మ

(మొదటి పేజీ తరువాయి)

చాటిచెప్పే ఈ పండుగ ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. పూలతో బతుకమ్మను అలంకరించి, పాటలు పాడుతూ సంప్రదాయబద్ధంగా జరుపుకునే ఈ వేడుకలు మన సంస్కృతీ వైభవాన్ని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

సీజేపీ నేత అభిజీత్ దీప్కేకు బెయిల్

- ఏడాది పాటు శాంతిభద్రతలకు భంగం కలిగించరాదని షరతు
- నిరసన ప్రదర్శనకు వెళ్తుండగా నిర్బంధం.. నేహా బోరా కూడా విడుదల

న్యూఢిల్లీ,అక్టోబర్ 17 : కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు ఢిల్లీలోని ప్రత్యేక కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ శనివారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో నిర్వహించిన 'లెట్రా దో తిరంగా' నిరసన ప్రదర్శనలో పాల్గొనేందుకు వెళ్తుండగా పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు.ముందస్తు చర్యల్లో భాగంగా దీప్కేపై కేసు నమోదు చేసి, మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. ఏడాది పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడబోనని హామీ ఇస్తూ పూచీకత్తు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి నిర్బంధం అవసరం లేదని పేర్కొంటూ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.ఇదే నిరసన ప్రదర్శనలో పాల్గొన్న అఖిల భారత విద్యార్థి సంఘం అధ్యక్షురాలు నేహా బోరాను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం శనివారం ఉదయం ఆర్‌కే పురం పోలీస్‌స్టేషన్ నుంచి ఆమెను విడుదల చేశారు.

గోదావరికావేరి అనుసంధానం ముసుగులో మరో కుట్ర!

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. దీనివల్ల తెలంగాణకు దక్కాల్సిన గోదావరి జలాల వాటాపై ప్రభావం పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.గోదావరికావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టుపై నవంబర్ 3న ఢిల్లీలో జాతీయ జల అభివృద్ధి సంస్థ నమావేశం జరగనున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలని హరీశ్‌రావు కోరారు. రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం కలగకుండా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణకు రావాల్సిన గోదావరి జలాల వాటాపై స్పష్టత వచ్చిన తర్వాతే నదుల అనుసంధాన ప్రాజెక్టుపై ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. రాష్ట్ర సాగునీటి ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరారు.**గోదావరి జలాల వాటాపై స్పష్టత అవసరం** తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన నీటి వాటాను పరిరక్షిం చేందుకు ప్రభుత్వం కృషి చేయాలని హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నదుల అనుసంధాన ప్రతిపాదనలను పరిశీలించాలని సూచించారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

- సమగ్ర భూ సర్వేపై మంత్రి పొంగులేటి సమీక్ష
- భూ యజమానులకు ముందస్తు నోటీసులు ఇవ్వాలి.. పారదర్శకంగా సర్వే చేపట్టాలి



హైదరాబాద్,అక్టోబర్ 17 : తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ సర్వేపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. భూ సర్వేలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, సర్వే ప్రారంభించే ముందు భూ యజమానులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో భూ సర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. తొలి దశలో ఇప్పటికే 2,720 గ్రామాల్లో సర్వే పూర్తయిందని, వచ్చే నెలాఖరులోగా మొదటి దశను పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ప్రతి భూకమతానికి కచ్చితమైన సరిహద్దులు నిర్ణయించి, ప్రతి సర్వే నంబరుకు ప్రత్యేక భూదార్ గుర్తింపు సంఖ్య కేటాయించనున్నట్లు చెప్పారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూములను కొలిచి, వివరాలను డిజిటల్ రూపంలో భద్రపరచడంతో పాటు భూభారతి అంతర్జాల వేదికలో నమోదు చేస్తామని తెలిపారు. సర్వేకు సంబంధించి భూ యజమానులకు అభ్యంతరాలు ఉంటే స్వీకరించి పరిశీలిస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములు, గ్రామకంఠాల సరిహద్దుల విషయంలో స్పష్టత ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ప్రజా అక్షరం న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత ఘనంగా అన్నప్రసాద వితరణ



నర్వ కర్రమ్మ గుడిలో దేవి నవరాత్రి వేడుకల్లో భక్తుల ఆత్మీయ కోలాహలం అమ్మవారి ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ మాజీ సర్పంచ్ అధికార కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబేద్కర్ సంఘం నేతలు

నర్వ అక్టోబర్ 17(ప్రజా అక్షరం న్యూస్) మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు శనివారం నర్వ మండల కేంద్రంలోని ప్రసిద్ధి కర్రెమ్మ గుడి ప్రాంగణంగాంలో కొలువైన దుర్గామాత భక్తులకు లక్ష్మీదేవి అలంకారణలో దర్శనమిచ్చారు దాసధాన్య కొలువైన దుర్గామాత భక్తులకు లక్ష్మీదేవి ప్రదాత అయినా లక్ష్మీదేవి రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడానికి ఉదయం నుండి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు అన్న ప్రసాద వితరణ వేడుకల్లో ప్రముఖులు అమ్మ వారి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు ఈ శుభ సందర్భంగా భక్తులకు కొరకు కట్ట నరసింహులు దంపతులు తమ సొంత కర్చులతో అలా ప్రాణంగం అత్యంత ఘనంగా భారీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు ఆలయానికి వచ్చే ప్రతి ఒక భక్తునికి వారే స్వయంగా దగ్గరుండి తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ పవిత్ర పూజా కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణలో స్థానిక గ్రామ సర్పంచ్ టి హనుమంత్ రెడ్డి మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు హనుమంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దండు అయ్యప్ప ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గుడిసె వెంకటయ్య శరణప్ప ఎం బొజ్జన్న ఎం కురుమూర్తి డైరెక్టర్ వెంకటన్న పాల్గొని అమ్మవారికి ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు నర్వ మండల ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలు కలగాలని ఈ సందర్భంగా వారు అమ్మవారిని ప్రార్థించారు మంగళ వాయిద్యాలు భక్తి కీర్తనతో కర్రెమ్మ గుడి ప్రాశీగణ మంత ఆత్మీయక శోభతో మారు మోగింది ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ విభాగాల ముఖ్య నాయకులు ఆలయ కమిటీ ప్రతినిధులు మరియు మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

అంగన్వాడీలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం.



దీపాయంపల్లిలో తొమ్మిది రోజుల పౌష్టికాహార పంపిణీ ప్రారంభం.

దౌల్తాబాద్ అక్టోబర్ 17(ప్రజా అక్షరం) మండలంలోని దీపాయంపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో తల్లులు, గర్భిణులు, బాలింతలు, ప్రీ స్కూల్ చిన్నారులకు తొమ్మిది రోజుల పాటు అందించే పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గజ్వెల్ దుర్గేష్ ముఖ్య అతిథిగా సర్పంచ్ గజ్వెల్ దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరై పౌష్టికాహార పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గజ్వెల్ దుర్గేష్ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించడంతోపాటు వారు ఆరోగ్యంగా ఎదిగేందుకు పౌష్టికాహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు.ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. చిన్నతనం నుంచే పిల్లలకు పౌష్టికాహారం అందించడం వల్ల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పునాది పడుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలు కేవలం పౌష్టికాహార పంపిణీకే పరిమితం కాకుండా చిన్నారులకు ప్రాథమిక విద్య అందించడం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నాయని వివరించారు.తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సర్పంచ్ కోరారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చిన్నారుల ఎదుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అంగన్వాడీ సిబ్బంది సూచనలు పాటించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగకు శేరిపల్లిలో ప్రత్యేక ఏర్పాట్లు.



- చెరువు కట్టపై కరెంటు స్తంభం ఏర్పాటు.. మెట్లకు రంగులు.

- గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల నర్సింలు ఆధ్వర్యంలో పనులు.

దౌల్తాబాద్ అక్టోబర్ 17(ప్రజా అక్షరం) తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని దౌల్తాబాద్ మండలం శేరిపల్లి బందారం గ్రామంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. గ్రామ సర్పంచ్ నర్సింలు ఆధ్వర్యంలో చెరువు కట్టపై కరెంటు స్తంభాన్ని ఏర్పాటు చేయడంతో పాటు చెరువు వద్ద ఉన్న మెట్లకు రంగులు వేయించారు. పండుగ సందర్భంగా గ్రామ ప్రజలకు సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపట్టారు.బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులకు ఎంతో ప్రత్యేకమైనది. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలతో గ్రామ ప్రజలకు సౌకర్యాలు కల్పించాలనే బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ మహిళలు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. గ్రామాల్లో చెరువుల వద్ద బతుకమ్మలను ఆడించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో గ్రామంలో చెరువు కట్ట పరిసరాలను పండుగకు అనువుగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు.చెరువు కట్టపై కరెంటు స్తంభం ఏర్పాటు చేయడంతో పాటు మెట్లకు రంగులు వేయించడం ద్వారా పరిసరాలను అందంగా తీర్చిదిద్దారు. పండుగ సమయంలో గ్రామ ప్రజలు చెరువు వద్దకు చేరుకునే నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లకు ప్రాధాన్యత ఇచ్చారు. గ్రామంలో పండుగ వేడుకలు సాంప్రదాయబద్ధంగా, సంతోషకరమైన వాతావరణంలో జరిగేలా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సహకరిస్తున్నారు.
గ్రామ అభివృద్ధితో పాటు పండుగలు, సంప్రదాయాలకు సంబంధించిన కార్యక్రమాల్లోనూ గ్రామపంచాయతీ ప్రత్యేక శ్రద్ధ చూపడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు సి ఏ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు:



కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు డాకోళ్ల ఆంజనేయులు గౌడ్.

దౌల్తాబాద్ అక్టోబర్ 17(ప్రజా అక్షరం) మండల ప్రజలందరూ బతుకమ్మ, విజయదశమి పండుగలను సంతోషంగా, సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు డాకోళ్ల ఆంజనేయులు గౌడ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల జీవితాల్లో ఆనందాన్ని నింపుతుందని వారు పేర్కొన్నారు. ఆడపడుచులందరూ బతుకమ్మ వేడుకలను ఉత్సాహంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగ నిలుస్తుందని తెలిపారు.దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరుకున్నారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, గ్రామాల్లో సోదరభావం, ఐకమత్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ పండుగలను ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరుతూ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

మండల ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు:



బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు సర్వుగారి భూపాల్‌రెడ్డి, సీనియర్ నాయకుడు దార సత్యనారాయణ.

దౌల్తాబాద్ అక్టోబర్ 17(ప్రజా అక్షరం) మండల ప్రజలందరూ బతుకమ్మ, విజయదశమి పండుగలను సంతోషంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని దౌల్తాబాద్ మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు సర్వుగారి భూపాల్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు దార సత్యనారాయణ ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపాలని వారు పేర్కొన్నారు.మహిళలు, ఆడపడుచులు బతుకమ్మ వేడుకలను ఉత్సాహంగా జరుపుకోవాలని, విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా పండుగ నిలుస్తుందని తెలిపారు.
మండల ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని కోరుకుంటూ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

బతుకమ్మ, దసరా పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి:



దౌల్తాబాద్ ఎస్సై గంగాధర అరుణ్ కుమార్.

దౌల్తాబాద్ అక్టోబర్ 17(ప్రజా అక్షరం) బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలందరూ సంతోషంగా, భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని దౌల్తాబాద్ ఎస్సై గంగాధర అరుణ్ కుమార్ తెలిపారు. పండుగల సందర్భంగా ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.పండుగలను పురస్కరించుకుని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని సూచించారు. పండుగల వేళ ప్రతి ఒక్కరూ పరస్పర సోదరభావంతో, స్నేహపూర్వక వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తినా, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.
ప్రజలందరూ పోలీసులకు సహకరించి బతుకమ్మ, దసరా పండుగలను ఆనందోత్సాహాల మధ్య ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై గంగాధర అరుణ్ కుమార్ కోరారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక.



మండల అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి ఆధ్వర్యంలో కండువాలు కప్పి ఆహ్వానం.

దౌల్తాబాద్ అక్టోబర్ 17(ప్రజా అక్షరం) దౌల్తాబాద్ మండలం ముబారస్పూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి ఆధ్వర్యంలో కోటి సత్తయ్య, కోటి నరసింహ, కోటి నరసయ్య, ఈదుగాని చంద్రం, ఈదుగాని సౌందర్య కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ ఈదుగాని సౌందర్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలుకాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పలువురు పార్టీలో చేరినట్లు నాయకులు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాకోళ్ల ఆంజనేయులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి హిరగౌని శ్రీనివాస్ గౌడ్, ముబారస్పూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బిక్షపతి, షాదుల్లా, వెంకటాచారి, కొంగర్ రాజుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు:

మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల మల్లేశం.



దౌల్తాబాద్ అక్టోబర్ 17(ప్రజా అక్షరం) మండల ప్రజలందరూ బతుకమ్మ, దసరా పండుగలను సంతోషంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల మల్లేశం ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు నిదర్శనమని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా పండుగను జరుపుకుంటామని తెలిపారు.
ఈ పండుగలు ప్రతి ఇంటా ఆనందాన్ని, సుఖసంతోషాలను నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మండల ప్రజల మధ్య సోదరభావం, ఐక్యత పెంపొందాలని, గ్రామాలన్నీ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికీ బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మండల ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు



గొడుగుపల్లి సర్పంచ్ మద్దెల వనజ స్వామి, ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి.

దౌల్తాబాద్, అక్టోబర్ 17 (ప్రజా అక్షరం) దౌల్తాబాద్ మండల ప్రజలందరూ బతుకమ్మ, దసరా పండుగలను సంతోషంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని గొడుగుపల్లి గ్రామ సర్పంచ్ మద్దెల వనజ స్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు వారు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రజలకు వారు పండుగ శుభాకాంక్షలు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను, ప్రకృతిపై ప్రేమను చాటుతుందని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.పజలందరూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పండుగలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని తెలిపారు. గ్రామాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, రైతులు, కూలీలు, వ్యాపారులు, అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.
మండల ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు. బతుకమ్మ, దసరా పండుగలు ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపాలని సర్పంచ్ మద్దెల వనజ స్వామి, ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి శుభాకాంక్షలు తెలిపారు.

మండల ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు



మండల ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు



సోదరభావం, ఐక్యత పెంపొందాలని, గ్రామాలన్నీ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికీ బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా అక్షరం న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

రోడ్డు కోసం 'మహా' పోరు: నారాయణపేటను ముట్టడించిన గులాబీ దళం!

నర్వ అక్టోబర్ 17(ప్రజా అక్షరం న్యూస్) మక్తల్ – నారాయణపేట నాలుగు లైన్ల రహదారి నిర్మాణంలో జరుగుతున్న అంతులేని జాప్యాన్ని నిరసిస్తూ గులాబీ దళం ఉమ్మడి జిల్లా చరిత్రలోనే కనువిని ఎరుగని రీతిలో మహా ఆందోళనకు తెరలేపింది. మంత్రులు, పాలకులు ఎన్నిసార్లు శంకుస్థాపనలు చేసినా, వందల కోట్ల నిధులు ప్రకటించినా క్షేత్రస్థాయి లో పనులు ముందుకు సాగకపోవడంపై నిరసన జ్వాలలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే, మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నేతృత్వంలో సుమారు 30 కిలోమీటర్ల మేర చేపట్టిన విప్లవాత్మక 'మహా పాదయాత్ర' నారాయణపేట జిల్లా కేంద్రాన్ని ప్రజాక్షేత్రంగా మార్చేసింది.నర్వ నుంచి ఎగసిన ప్రజా వెల్లువ:ఈ ఆందోళన పోరాటంలో నర్వ మండలం అత్యంత కీలక భూమిక పోషించింది. నాలుగు లైన్ల రోడ్డు డిమాండ్‌కు మద్దతుగా నర్వ మండలం నుండి గులాబీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, మరియు రైతాంగం ఉప్పెనలా కదలివచ్చారు. వందలాది వాహనాలతో, గులాబీ జెండాల కేరింతలతో నర్వ మండలం నుండి భారీగా తరలిన జనసందోహం మక్తల్ పాదయాత్రలో చేరడంతో ఉద్యమం మరింత ఉధృతంగా మారింది.



రహదారి పొడవునా గుంతలమయంగా మారి, నిత్యం ప్రమాదాలతో ప్రయాణికులు, అత్యవసర రోగులు నరకయాతన అనుభవిస్తున్న వైనాన్ని గులాబీ దళం ప్రజా కోర్టులో ఎండగట్టి ంది.కలెక్టరేట్ ముట్టడి.. దిగిరావాల్సిందే:మక్తల్ నుండి ప్రారంభమైన ఈ మహా పాదయాత్ర నారాయణపేట జిల్లా కేంద్రానికి చేరుకోనుంది. రోడ్ల పనులకు తక్షణమే మోక్షం కల్పించాలని, టెండర్లు, నిధుల మంజూరుపై స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు కదిలేది లేదంటూ గులాబీ దళం కలెక్టరేట్ ముట్టడికి కదనరంగం సిద్ధం చేసింది. నిర్లక్ష్యపు నిద్రలో ఉన్న అధికార యంత్రాంగం కళ్ళు తెరిపించేలా, జిల్లా కలెక్టర్‌కు భారీ ఎత్తున వినతిపత్రం అందజేసేందుకు చిట్టెం రామ్మోహన్ రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. గులాబీ శ్రేణుల భారీ జనసమీకరణతో నారాయణపేట జిల్లా యంత్రాంగం ఒక్కసారిగా అప్రమత్తమైంది.

దళిత సంఘాల నాయకులు చేర్యాల మున్సిపల్ కమిషనర్ గారిని సన్మానించడం

చేర్యాల అక్టోబర్ 17 ప్రజా అక్షరం చేర్యాల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యత లు తీసుకున్న గౌరవ శ్రీ ఎ. అభిలాష్ సార్ గారిని గౌరవ పూర్వకంగా కలసి వారిని సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు సుద్దాల లక్ష్మణ్ గారు,షెడ్యూల్ కులాల సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బుట్టి బుక్షపతి గారు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చేర్యాల నియోజ కవర్గ మాజీ అధ్యక్షులు ఎర్రగుంట ప్రభాకర్ గారుమాదిగ ఉద్యోగస్తుల సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కోతి యాకుబ్ మాదిగ గారు ఈ కార్యక్రమంలో కమిషనర్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది



యువతలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడానికే క్రీడలు: ఎస్ఐ

చిట్యాల, అక్టోబర్ 17 (ప్రజా అక్షరం ప్రతినిధి):
క్రీడలు కేవలం గెలుపోటములకే పరిమితం కాకుండా యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సోదరభావం మరియు ఐక్యతను పెంపొందిస్తాయని చిట్యాల సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) వెంకటరెడ్డి అన్నారు. వట్టిమర్తి గ్రామంలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఏర్పాటు చేసిన వట్టిమర్తి ప్రీమియర్ లీగ్ -- సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామ యువత అంతా ఒకే వేదికపైకి వచ్చి ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయ మన్నారు. క్రీడల ద్వారా స్నేహబంధాలు బలోపేతమవుతాయని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడా రరంగంలో రాణించాలని ఆకాంక్షించారు.గ్రామ యువతను ఒకే తాటిపైకి తీసుకురావాలనే గొప్ప ఆశయంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి స్నేహభావంతో మెలగడమే ఈ టోర్నీ ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి మేడి శ్రీలత,ఉపసర్పంచ్ శ్రీమతి బెల్లి భవాని, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, టోర్నమెంట్ నిర్వాహకులు, స్థానిక యువత మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: చిరుమర్తి లింగయ్య

చిట్యాల, అక్టోబర్ 17 (ప్రజా అక్షరం ప్రతినిధి):
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం చిట్యాలలో ప్రచారం నిర్వహించారు. పలువురు పట్టభద్రులను కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన పట్టభద్రులతో ఓటరు నమోదు చేయించారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగ భృతి, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లపై హామీలు ఇచ్చినా, వాటి అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు.ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించి, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో తమ పేరు నమోదైందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. రాబోయే



ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జడల ఆది మల్లయ్య, బొబ్బలి శివశంకర్ రెడ్డి, మెండే సైదులు, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ లు నడిగోటి శ్రీనివాస్, ఎస్ కే షబాణ అజీమ్, జిట్టా శేఖర్, కొలను వెంకటేశం తదితరులు పాల్గొన్నారు..

ఐదు గ్రామాలకు విద్యుత్ ఫీడర్ ఏర్పాటు.

ఇన్‌చార్జి ఏఈ శ్రీధర్‌కు సర్పంచుల ఘన సన్మానం.

దౌల్తాబాద్ అక్టోబర్ 17(ప్రజా అక్షరం) దౌల్తాబాద్ మండల పరిధిలోని గోవిందాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఐదు గ్రామాలకు ప్రత్యేకంగా ఫీడర్ ఏర్పాటు చేసినందుకు ఇన్‌చార్జి ఏఈ శ్రీధర్‌ను ఆయా గ్రామాల సర్పంచులు ఘనంగా సన్మానించారు. గువ్వలేగి సర్పంచ్ అల్లి శేఖర్‌రెడ్డి, కోనాయిపల్లి సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, గోవిందాపూర్ సర్పంచ్ దాసు తదితరులు ఏఈని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు సంబంధించి నెలకొన్న సమస్యలను



సర్పంచులు ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాల్లో అవసరమైన చోట విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై స్థానిక ఏడీకి కూడా విన్నవించినట్లు సర్పంచులు తెలిపారు.వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఏఈ శ్రీధర్.. అవసరమైన చోట విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని ఐదు గ్రామాల సర్పంచులకు హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు.ఐదు గ్రామాలకు ఫీడర్ ఏర్పాటు చేయడంతో విద్యుత్ సరఫరా సమస్యలు తగ్గుతాయని, గ్రామాల ప్రజలకు మరింత మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని సర్పంచులు ఆశాభావం వ్యక్తం చేశారు.

దసరా రద్దీ నియంత్రన కై జాతీయ రహదారి పై పోలీసుల ప్రత్యేక చర్యలు.

చిట్యాల, అక్టోబర్ 17 (ప్రజా అక్షరం ప్రతినిధి):
దసరా పండుగ నేపథ్యంలో జాతీయ రహదారి-65 (ఎన్‌హెచ్-65)పై పెరిగే వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు చిట్యాల పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంకు వద్ద ఉన్న యూటర్న్‌ను తాత్కాలికంగా మూసివేశారు.డీఎస్పీ శివరామ్ రెడ్డి, నార్కట్‌పల్లి సీఐ సురేష్, చిట్యాల ఎస్ఐ వెంకట్ రెడ్డితో కలిసి ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలించారు. ట్రాఫిక్ అంతరాయాలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దసరా సందర్భంగా వాహనాల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.వాహనదారులు పోలీసుల



సూచనలు పాటించి ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని పోలీసులు కోరారు..

ఫోటో.. ట్రాఫిక్ నియంత్రణను పరిశీలిస్తున్న అధికారులు

మహాలక్ష్మి దేవి అవతారంలో దుర్గమ్మ దర్శనం

భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు.
. అన్నప్రసాద వితరణ.

దౌల్తాబాద్ అక్టోబర్ 17(ప్రజా అక్షరం) దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ దుర్గాభవాని దేవాలయంలో నిర్వహిస్తున్న దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారిని మహాలక్ష్మి దేవి అవతారంలో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు మహాలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి– భక్తులకు అన్నప్రసాద వితరణ.నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని





స్వీకరించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు.దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండటంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. భక్తుల సహకారంతో ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిపూర్వకంగా కొనసాగుతున్నాయి. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని భక్తులు ప్రార్థించారు.

వెంకటాపూర్ గ్రామంలో మహిళలకు చీరలు పంపిణీ చేసిన రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి

తుర్కపల్లి ,అక్టోబర్ 17 ప్రజా అక్షరం న్యూస్
తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో గ్రామ ఆడపరచులకు బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు బతుకమ్మ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి నాయకులు కల్లూరి కరుణాకర్ రెడ్డి, కల్లూరి వెంకట నరసింహారెడ్డి, కల్లూరి శ్రీనాథ్ రెడ్డి ,కందుకూరి నవీన్ కుమార్ ,వేముల లక్ష్మీ నరసయ్య, కొడపాక పాపయ్య ,



కొడపాక సోమయ్య, కొడపాక మహేష్ ,వేముల మధు ,గ్రామస్తులు , మహిళలు పాల్గొన్నారు

ప్రజా అక్షరం న్యూస్
TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

అర్హులకు చట్టపరమైన హక్కులు అందించడమే ప్రధాన లక్ష్యం

తుర్కపల్లి ,అక్టోబర్ 17 ప్రజా అక్షరం న్యూస్



అర్హులకు చట్టపరమైన హక్కులు న్యాయ సహాయం అందించడమే న్యాయ సేవాధికార సంస్థల ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్యుడు సెక్రటరీ సిహెచ్ పంచాక్షరి అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం రామోజీ నాయక్ తండాలో ఆగస్టు 25 నుంచి నిర్వహించిన న్యాయ సేవలు మెగా డ్రైవ్ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ పంచాక్షరి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల సమన్వయంతో గ్రామ ప్రజలకు న్యాయ సేవలతో పాటు పలు సంక్షేమ పథకాలు పయోజనాలు అందించామని అన్నారు. బాలికలకు సైకిళ్లు, యువతకు పోటీ పరీక్షల పుస్తకాలు, అవసరమైన వారికి కండ్లజోళ్ళు అందించిన దాతలను అభినందించారు .జిల్లా ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు మిలింద్ కాంబ్లే మాట్లాడుతూ హక్కులతో పాటు ప్రతి పౌరుడు ప్రాథమిక అధ్యక్షుడు మిలింద్ కాంబ్లే మాట్లాడుతూవిధులను కూడా బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజలకు చట్టంపై అవగాహన పెరగాలని చట్టాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రామోజీ నాయక్ తండాను ప్రభుత్వపరంగా చట్ట పరంగా రావలసిన అన్ని ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత మాట్లాడుతూ మెగా డ్రైవ్ లో వివిధ శాఖల సహకారంతో అర్హులకు ప్రభుత్వ ప్రయోజనాలు అందించా మని గ్రామ ప్రాథమిక పాఠశాలను పున: ప్రారంభించడం ప్రధాన ఘనతగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా అడ్వకేట్, రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షుడు రహీం మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన హక్కులను బీద ధనిక ఇతరత్రా కారణాల వలన సాధికారత కోల్పోకూడదని ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని గ్రామస్థాయిలో అక్షరాస్యతో పాటు న్యాయ విజ్ఞానం పెంచుకోవడం ముఖ్యమని అన్నారు. గ్రామ సర్పంచ్ బానోతు సతీష్ కుమార్ మాట్లాడుతూ రామోజీ నాయక్ తండ గ్రామాన్ని ఎన్నుకోవడం ఈ గ్రామాన్ని చట్టంపై అవగాహన కల్పించడమే కాక జిల్లా శాఖలను అందరినీ సమన్వయపరచి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశారని అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. కార్యక్రమంలో రేషన్ షాప్ సబ్ సెంటర్ ను ప్రారంభించినట్లు తెలిపారు .విద్యార్థులు మాదకద్రవ్యాల నిషేధము, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రదర్శించిన నాటికలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, సంక్షేమ శాఖ అధికారి సిహెచ్ శ్రీనివాస్ ,డిఆర్డిఓ నాగిరెడ్డి ,తాసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ మంజూషా రాణి, ఏవో శ్రీ ఉమా, గ్రామ లీగల్ క్లినిక్ న్యాయ సేవా సంస్థ పానెల్ అడ్వకేట్ పిడుగు ఐలయ్య, జిల్లా న్యాయ సేవ సంస్థ ముఖ్య సహాయ న్యాయవాది భూపాల్ రెడ్డి, బొమ్మ వెంకటేశం ,రాజశేఖర్, గంధం నాగరాజు ,తదితర న్యాయ సహాయ న్యాయవాదులు,అన్ని శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు

విద్యుత్ కోతలను వెంటనే నివారించాలి

తుర్కపల్లి ,అక్టోబర్ 17 ప్రజా అక్షరం న్యూస్



విద్యుత్ కోతలను వెంటనే నివారించాలని, రైతులకు ఫసల్ బీమా పంట నష్టపరిహారం అందించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, బొల్లు నరసింహ యాదవ్ లు అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్స్టేషన్ వద్ద తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ కోతలకు నిరసనగా బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ పిలుపుమేరకు జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సాగునీటికి అవసరమైన సమయంలో విద్యుత్ అంధకా పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతున్నాయని, రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలపై తక్షణమే స్పందించి వ్యవసాయానికి నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతుల పంటకు భద్రత కల్పించేందుకు ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని, ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వాటాను తక్షణమే చెల్లించి అర్హులైన రైతులకు బీమా ప్రయోజనాలను అందించాలని కోరారు..ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా మీడియా కో-కన్వీనర్ భానోత్ శంకర్ నాయక్, సీనియర్ నాయకులు యట పెంటయ్య, రాష్ట్ర ట్రేడర్స్ సెల్ కార్యవర్గ సభ్యులు కందుకూరి చల్మయ్య, రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు చాంద్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, పాముల రామచంద్రం, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు మేకల పాండు యాదవ్, మండల ఉపాధ్యక్షులు ఆకుల భాస్కర్, గుండెబోయిన మల్లేశం, బర్మా జంగయ్య, పులి భలేష్, తిరుమణి నరేశ్ గౌడ్, తిరుమల రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ఎమ్మెల్యే



ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,అక్టోబర్ 17 :- రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు,ఎద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గోదావరిఖనిలోని 8ఇంక్లైన్ కాలనీ,ఓసీపీ 3,వకీలపల్లి, విఠల్ నగర్,రమేష్ నగర్,సి ఎస్ పి తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పలు దుర్గాదేవి మండపాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నా రు.ప్రత్యేక పూజల్లో పాల్గొని,అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులను,నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్,కార్పొరేషన్ అధ్యక్షులు,కార్పొరేటర్ లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

రామగిరి ఖిల్లాకు రోప్ వే

ఎంపీ వంశీకృష్ణ చొరవతో
మంథని చరిత్రకు మహర్దశ



ప్రజా అక్షరం.(ప్రతినిధి), రామగుండం, అక్టోబర్ 17 :దశాబ్దాలుగా పర్యాటక సదుపాయాలకు నోచుకోని చారిత్రక రామగిరి ఖిల్లాకు కొత్త శోభ రానుంది.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రత్యేక చొరవతో ఖిల్లాకు రోప్ వే ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జిల్లా పర్యాటక అభివృద్ధిలో కీలక ముందడుగుగా మారింది.రామగిరి ఖిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఎంపీ వంశీకృష్ణ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఖిల్లా చారిత్రక ప్రాధాన్యత,పర్యాటకులు పడుతున్న ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చేసిన నిరంతర కృషి ఫలితంగా కొండ దిగువ నుంచి ఖిల్లా పైభాగం వరకు 2.1 కి.మీ. రోప్ వే ప్రాజెక్టుకు కేంద్రం నిధులు మంజూరు చేసింది.ఈ రోప్ వే అందుబాటులోకి వస్తే పర్యాటకులు సులభంగా ఖిల్లా పైకి చేరుకొని అక్కడి చారిత్రక కట్టడాలు,ప్రకృతి అందాలు, అరుదైన ఔషధ మొక్కలను వీక్షించవచ్చు.దీంతో పాటు పర్యాటక మౌలిక సదుపాయాల కల్పనకు కూడా అదనపు నిధులు మంజూరు కానున్నాయి.రామగిరి ఖిల్లా అభివృద్ధితో మంథని,పెద్దపల్లి పరిసర ప్రాంతాల్లో పర్యాటకుల రాక పెరిగి హోటళ్లు,రవాణా, చిరు వ్యాపారాలకు డిమాండ్ పెరిగి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని చారిత్రక ప్రాంతాలకు జాతీయ స్థాయి గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ఎంపీ వంశీకృష్ణ చేస్తున్న కృషికి రామగిరి రోప్ వే ప్రాజెక్టు నిదర్శనంగా నిలవనుంది.

పట్టభద్రుల ఎన్నికల్లో సామ రామ్మోహన్ రెడ్డిని గెలిపించాలి

కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలినవంబర్ 6 వరకు పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలి: ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



మల్కాజిగిరి, అక్టోబరు 17 ప్రజా అక్షరం
హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డిని గెలిపించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో కష్టపడి పనిచేయాలని పట్టభద్రుల ఎన్నికల మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను పట్టభద్రులకు వివరించి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని సూచించారు. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం శనివారంయల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లోని మైనంపల్లి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మైనంపల్లి రోహిత్‌తో పాటు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని, అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని అన్నారు. పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి, నవంబర్ 6వ తేదీ వరకు అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు అయ్యేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని, పట్టభద్రులను కలిసి నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపునకు క్షేత్రస్థాయిలో సమష్టి కృషి అవసరమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ డివిజన్ ప్రెసిడెంట్లు జీడి సంపత్ గౌడ్ బి కే శ్రీనివాస్ జి ఎన్ వి సతీష్ కుమార్ ఉపేందర్ రెడ్డి పిట్టల శ్రీనివాస్ సంతోష్ రామ్ దాస్ వినోద్ యాదవ్ ప్రవీణ్ పిట్టల నాగరాజ్ మంద భాస్కర్ తరుణ్ కుమార్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎన్నికల్లో ఏఐటియుసి విజయం



ఆర్జీ వన్ ఏరియాలో కార్మికులకు స్వీట్లు పంపిణి చేసిన గుర్తింపు సంఘం నాయకులు.

ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,అక్టోబర్ 17 :-రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 9 న జరిగిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో అధిక డిపోల్లో ఏఐటియుసికి విజయం చేకూర్చిన సందర్భంగా శనివారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలోని అన్ని గనులు, ఓసిపి 5, డిపార్ట్మెంట్ ల పై సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులకు స్వీట్లు పంపిణి చేయడం జరిగిందని ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను లు పేర్కొన్నారు. శనివారం వారు జిడికె 11వ ఇంక్లైన్, జిడికే 2వ ఇంక్లైన్ మరియు ఓసిపి 5 లో జరిగిన స్వీట్స్ పంపిణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ లో గుర్తింపు సంఘం ఎన్నికలు రద్దు చేసిందని,ఆర్టీసీ లో కార్మికుల సమస్యల పై యూనియన్ లు మాట్లాడకుండా చేసిందని ఆరోపించారు.గత పది సంవత్సరాలుగా ఆర్టీసీలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి కృషి చేయడం జరిగిందని, ఏఐటియుసి ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని జేఏసీ గా ఏర్పడి ఆర్టీసీ ని ప్రభుత్వం లో విలీనం చేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మూడు రోజులు సమ్మె చేసిన మేరకు రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పది సంవత్సరాల తరువాత ఆర్టీసీ లో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించిందని, ఈ ఎన్నికల్లో ఏఐటియుసి అనుబంధ ఎంప్లాయిస్ యూనియన్ 97 డిపోల్లో 80 కి పైగా విజయం సాధించిందని పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర వ్యాప్త గుర్తింపు సంఘం ఎన్నికల ఫలితాలు వెలవడుతాయని, ఇందులో కూడా ఎంప్లాయిస్ యూనియన్ కూటమి కి విజయం చేకూర్చే అవకాశం ఉందని తెలిపారు. కార్మిక సంఘాలు లేకుండా యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కరించదని, అది ఏ యూనియన్ కానీ కార్మిక సంఘాలు ఉంటేనే కార్మిక సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా సింగరేణి సంస్థ మనుగడ కొనసాగాలంటే రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి బాకీ ఉన్న 59 వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 13న విద్యుత్ సౌద సింగరేణి సంస్థ మనుగడ కొనసాగాలంటే ముందు ధర్నా నిర్వహించి అధికారుల కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ఈ నెలాఖరులోగా బకాయిలు చెల్లించకుంటె సింగరేణి నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి బొగ్గు, విద్యుత్ సరఫరా ను అడ్డుకుంటామని హెచ్చరిక చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. బకాయిలు వసూలు కాకపోవడం వల్ల సింగరేణి సంస్థ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిందని, దీని వల్ల బొగ్గు ఉత్పత్తి కోసం యంత్రాల విడి భాగాలు, పని ముట్లు, సేఫ్టీ మెటీరియల్ సరఫరా లేక అనేక అవస్తలు పడుతున్నారని,ప్రమాదాలు జరుగుతున్నాయని,బొగ్గు ఉత్పత్తి పడిపోయిందని వారు పేర్కొన్నారు.రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆ యూనియన్ లు హక్కుల కోసం పోరాటాలు ఉద్యమాలు చేయలేరని,ఏ పోరాటం చేయాలన్న, ఏ హక్కు సాధించాలన్న అది ఒక్క ఏఐటియుసి కి సాధ్యం అని వారు పేర్కొన్నారు.సింగరేణి పరిరక్షణ కోసం కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.కాగా జిడికే 11వ ఇంక్లైన్ లో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ సింగరేణి కార్మికులకు స్వీట్లు పంపిణి చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్, బోగ సతీష్ బాబు, సహాయ కార్యదర్శి మాదన మహేష్, సిద్దమల్ల రాజు ,దొంత సాయన్న,చెప్యాల భాస్కర్,మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న,గుర్రం ప్రభుదాస్,నాయిని శంకర్, గొడి శల నరేశ్, దాసరి శ్రీనివాస్, దాసరి అనిల్, బి.శ్రీరాములు, ఊరడి అంజన్న తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మనాలి ఠాకూర్



ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,అక్టోబర్ 17 :- శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని రామగుండం శాసనసభ్యులు గౌరవనీయులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ శనివారం గోదావరిఖని శివాజీ నగర్‌లో కొలువుదీరిన పురస్కరించుకొని రామగుండం శాసనసభ్యులు గౌరవనీయులు ఎం ఎస్ రాజ్ దుర్గామాతను దర్శించు కున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చే శారు. అమ్మవారి దివ్య ఆశీస్సులతో రామగు ండం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించా రు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారు. దుర్గామాత కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని భక్తులు ప్రార్థిస్తున్నారు.

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

బతుకమ్మ, దసరా పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి:

ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పబ్బ మాధవి అశోక్.



దౌల్తాబాద్ అక్టోబర్ 17(ప్రజా అక్షరం) దౌల్తాబాద్ మండల ప్రజలందరూ బతుకమ్మ, దసరా పండుగలను సంతోషంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలు పబ్బ మాధవి అశోక్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్ మండల ప్రజలకు బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు నిదర్శనమని పేర్కొన్నారు. విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి పండుగలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు. పండుగలు ప్రజల మధ్య ప్రేమాభిమానాలను, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ పండుగల సందర్భంగా ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని పబ్బ మాధవి అశోక్ ఆకాంక్షించారు.

బతుకమ్మ, దసరా పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి:సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్.



దౌల్తాబాద్ అక్టోబర్ 17(ప్రజా అక్షరం) దౌల్తాబాద్ మండల ప్రజలందరూ బతుకమ్మ, దసరా పండుగలను సంతోషంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని దౌల్తాబాద్ గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ఆమె సూచించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి పండుగలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని తెలిపారు.పండుగలు ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలందరూ పరస్పర స్నేహభావంతో మెలుగుతూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. మండల ప్రజలం దరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ ఆకాంక్షించారు.

సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీటీసీ పల్సం సతీష్ గౌడ్



వలిగొండ అక్టోబర్ 17 ప్రజా అక్షరం ప్రతినిధితెలంగాణ ఆడపడుచులందరికీ మాజీ ఎంపీటీసీ జిల్లా కాంగ్రెస్ నాయకుడు పల్సం సతీష్ గౌడ్ సద్దుల బతుకమ్మ దసర శుభాకాంక్షలు మాజీ ఎంపీటీసీ జిల్లా తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబతుకమ్మ పండుగ తెలం గాణ సంస్కృతికి, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు.రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా బతుకమ్మ, దసర పండుగలు జరుపుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు.

సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపిన తహసిల్దార్ జి. దశరథ



వలిగొండ అక్టోబర్ 17 ప్రజా అక్షరం ప్రతినిధి
తెలంగాణ ఆడపడుచుల అతి పెద్ద పండుగ సద్దుల బతుకమ్మ మరియు విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని తహసిల్దార్ జి. దశరథ మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు, ఐశ్వర్యాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.
ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా పండుగలను జరుపుకోవాలని కోరారు.

సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపిన ట్రస్మ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్



వలిగొండ అక్టోబర్ 17 ప్రజా అక్షరం ప్రతినిధి
తెలంగాణ ఆడపడుచుల అతి పెద్ద పండుగ సద్దుల బతుకమ్మ మరియు విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రశ్న జిల్లా అధ్యక్షుడు పాలకూర వెంకటేశం గౌడ్ మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు, ఐశ్వర్యాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాల తో, సంతోషంగా పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపిన ఏజేఆర్



వలిగొండ అక్టోబర్ 17 ప్రజా అక్షరం ప్రతినిధి
తెలంగాణ ఆడపడుచుల అతి పెద్ద పండుగ సద్దుల బతుకమ్మ మరియు విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు, ఐశ్వర్యాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాల తో, సంతోషంగా పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలు అందజేసిన ప్రభుత్వ విప్..



రాజపేట అక్టోబర్ 17 (ప్రజా అక్షరం): ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో జరిగిన సమావేశంలో రాజాపేట మండలంలోని రాజపేట, బూరుగుపల్లి, సింగారం, పాముకుంట, సోమ రం, రఘునాథపురం, చల్లూరు, మొదలగు గ్రామాల లో పూరి గుడిసెలలో నివాసము ఉంటున్న ఆవాసులకు, ఇందిరమ్మ పథకం రెండో విడత లో భాగంగా లబ్ధిదారులకు ఇళ్ల మంజూరి పత్రాలను ప్రభుత్వ విప్, ఆలేరు శాసనస భ్యులు బీర్ల ఐలయ్య అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పలు గ్రామాల సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రోడ్డు కోసం 'మహా' పోరు: నారాయణపేటను ముట్టడించిన గులాబీ దళం!

నర్వ అక్టోబర్ 17(ప్రజా అక్షరం న్యూస్) మక్తల్ – నారాయణపేట నాలుగు లైన్ల రహదారి నిర్మాణంలో జరుగుతున్న అంతులేని జాప్యాన్ని నిరసిస్తూ గులాబీ దళం ఉమ్మడి జిల్లా చరిత్రలోనే కనువిని ఎరుగని రీతిలో మహా ఆందోళనకు తెరలేపింది. మంత్రులు, పాలకులు ఎన్నిసార్లు శంకుస్థాపనలు చేసినా, వందల కోట్ల నిధులు ప్రకటించినా క్షేత్రస్థాయిలో పనులు ముందుకు సాగకపోవడంపై నిరసన జ్వాలలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే, మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నేతృత్వంలో సుమారు 30 కిలోమీటర్ల మేర చేపట్టిన విప్లవాత్మక 'మహా పాదయాత్ర' నారాయణపేట జిల్లా కేంద్రాన్ని ప్రజాక్షేత్రంగా మార్చేసింది.నర్వ నుంచి ఎగసిన ప్రజా వెల్లువ:ఈ ఆందోళన పోరాటంలో నర్వ మండలం అత్యంత కీలక భూమిక పోషించింది. నాలుగు లైన్ల రోడ్డు డిమాండ్‌కు మద్దతుగా నర్వ మండలం నుండి గులాబీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, మరియు రైతాంగం ఉప్పెనలా కదలివచ్చారు. వందలాది వాహనాలతో, గులాబీ జెండాల కేరింతలతో నర్వ మండలం నుండి భారీగా తరలిన జనసందోహం మక్తల్ పాదయాత్రలో చేరడంతో ఉద్యమం మరింత ఉధృతంగా మారింది. రహదారి పొడవునా గుంతలమయంగా మారి, నిత్యం ప్రమాదాలతో ప్రయాణికులు, అత్యవసర



రోగులు నరకయాతన అనుభవిస్తున్న వైనాన్ని గులాబీ దళం ప్రజా కోర్టులో ఎండగట్టింది .కలెక్టరేట్ ముట్టడి.. దిగిరావాల్సిందే:మక్తల్ నుండి ప్రారంభమైన ఈ మహా పాదయాత్ర నారాయణపేట జిల్లా కేంద్రానికి చేరుకోనుంది. రోడ్ల పనులకు తక్షణమే మోక్షం కల్పించాలని, టెండర్లు, నిధుల మంజూరుపై స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు కదిలేది లేదంటూ గులాబీ దళం కలెక్టరేట్ ముట్టడికి కదనరంగం సిద్ధం చేసింది. నిర్లక్ష్యపు నిద్రలో ఉన్న అధికార యంత్రాంగం కళ్ళు తెరిపించేలా, జిల్లా కలెక్టర్‌కు భారీ ఎత్తున వినతిపత్రం అందజేసేందుకు చిట్టెం రామ్మోహన్ రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. గులాబీ శ్రేణుల భారీ జనసమీకరణతో నారాయణపేట జిల్లా యంత్రాంగం ఒక్కసారిగా అప్రమత్తమైంది.

వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎస్ఐ తక్కియుద్దీన్



రాజాపేట అక్టోబర్ 17 (ప్రజా అక్షరం): రాజాపేట మండల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్క) ఆధ్వర్యంలో శనివారం రాజాపేట ఎస్సై తకియొద్దీన్ చే, సీనియర్ సిటిజన్స్ యాక్ట్ వాల్ పోస్టర్ రాజాపేట ఎస్సై తకియొద్దీన్ చే, ఆవిష్కరణ చేసారు. ఎస్సై తక్కియుద్దీన్ కు వృద్ధుల సంరక్షణ, పోషణ, చట్టాలకు సంబందించిన సమగ్ర సమాచారం తొ కూడిన హ్యాండ్ బుక్ అందచేసారు . ఈ కార్యక్రమంలొ మండల టాస్క బాద్యులు, బల్ల దామోదర్, బిర్రు సుదర్శన్, డాక్టర్ భోగ జ్ఞానేందర్, బూరుగు మహేందర్ రెడ్డి, జిల్లా బాద్యులు రాపోలు రామచంద్ర రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్కపై అపారమైన ప్రేమ 10 అడుగుల బతుకమ్మ అంకితం

వేలాది పాత నాణాలతో అద్భుత బతుకమ్మ రూపకల్పనఅక్క సంధ్యరాణికి అప్యాయతకు నిలువెత్తు రూపంఅక్క అనురాగానికి రామకోటి రామరాజు అపురూప కానుకసద్దుల బతుకమ్మ సందర్భంగా వినూత్న బతుకమ్మ



గజ్వేల్:అక్టోబర్ 17(ప్రజా అక్షరం) సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా వినూత్న ఆలోచనతో 10 అడుగుల నిలువెత్తు భారీ బతుకమ్మను వేలాది పాత నాణాలను ఉప యోగించి అద్భుతంగా రూపొందించారు. ఈ ప్రత్యేక బతుకమ్మను తన తోబుట్టువైన అక్క సంధ్యారాణికి అంకితం చేసి, ఆమెపై తనకున్న అపారమైన ప్రేమను ఉప యోగించి అద్భుతంగా రూపొందించారు. ఈ ప్రత్యేక బతుకమ్మను చాటుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షుడు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా భార్యతో కలిసి ఆవిష్కరించి మాట్లాడుతూ అక్కపై తనకున్న ప్రేమను మాట ల్లో పూర్తిగా వర్ణించలేనని అన్నారు. తోబుట్టు వుల అనుబంధం ఎంతో పవిత్రమైనదని, జీవితంలో అక్క స్థానం ప్రత్యేకమైనదని పేర్కొ న్నారు. అక్క ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు ఎన్ని చెప్పినా తక్కువేనని భావోద్వేగంగా తెలిపారు. బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని, అలాంటి పవిత్రమైన పండుగ సం దర్భంగా తన అక్కకు గుర్తుండిపోయే కానుక అందించాలనే ఆలోచనతో ఈ 10 అడుగుల భారీ బతుకమ్మను రూపొందించినట్లు తెలిపారు. వేలాది పాత నాణాలను ఉపయోగించి ప్రత్యేకంగా తీర్చిదిద్దానని తోబుట్టువుల మధ్య ఉండే విడదీయలేని అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

డెబ్యూ మ్యాచ్‌లో అదరగొట్టిన నికీ ప్రసాద్.. జింబాబ్వేపై 4 వికెట్ల తేడాతో భారత్ విజయం..!



రాయ్‌పూర్‌లో జింబాబ్వే మహిళలతో జరిగిన తొలి టీ20లో భారత మహిళల జట్టు అదరగొట్టింది. 115 పరుగుల లక్ష్యాన్ని 15.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 116 పరుగులు చేసి ఛేదించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ శుభారంభం చేసింది. ఈ మ్యాచ్‌తో పూర్తి స్థాయి కెప్టెన్‌గా స్మృతి మంధాన కొత్త అధ్యాయాన్ని విజయంతో ప్రారంభించింది.115 పరుగుల లక్ష్యం..

టాస్ గెలిచిన భారత కెప్టెన్ స్మృతి మంధాన తొలుత బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన జింబాబ్వే మహిళల జట్టు 20 42 పరుగులతో రాణించగా, షార్న్ మేయర్స్ 43 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు.భారత బౌలర్లలో నందని శర్మ రెండు వికెట్లు పడగొట్టారు. క్రాంతి గౌడ్‌శ్రీ చరణి (అరుంధతి రెడ్డి ఒక్కో వికెట్ తీశారు. ఫలితంగా జింబాబ్వే 114 పరుగులకే పరిమితమైంది.దీప్తి శర్మ అద్భుత ఇన్నింగ్స్..115 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే వికెట్లు కోల్పోయే పరిస్థితి ఎదురైంది. అయితే దీప్తి శర్మ (ణవవజూఅ ూష్ఖుతీఝు) కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును లక్ష్యానికి చేరువ చేశారు. ఆమె 35 బంతుల్లో 49 పరుగులు చేసి అర్ధశతకానికి ఒక్క పరుగు దూరంలో వెనుదిరిగారు.దీప్తి ఔటైన తర్వాత కూడా నికీ ప్రసాద్ బాధ్యత తీసుకున్నారు. అరంగేట్ర మ్యాచ్‌లోనే ఆమె కీలక పాత్ర పోషించారు. చివర్లో భారత్ విజయానికి అవసరమైన పరుగులను పూర్తి చేసింది.భారత్ విజయంలో నికీ ప్రసాద్ బ్యాటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె 35 బంతుల్లో 39 పరుగులు చేసి జట్టు విజయానికి బాటలు వేశారు. ఆమె ఇన్నింగ్స్‌లో

ఐటీ షేర్లలో భారీ ర్యాలీ.. టెక్ మహీంద్రా, విప్రో, ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లు ఎందుకు పెరిగాయి?



భారత స్టాక్ మార్కెట్‌లో ఐటీ కంపెనీల షేర్లు మరోసారి జోరందుకున్నాయి. టెక్ మహీంద్రా, విప్రో, ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (ుజూ) షేర్లు ట్రేడింగ్‌లో గణనీయంగా పెరిగాయి. మెరుగైన త్రైమాసిక ఫలితాలు, రాబోయే నెలల్లో పెద్ద డీల్స్ ఖరారయ్యే అవకాశాలు, అంతర్జాతీయ మార్కెట్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) సంబంధిత షేర్లలో చోటుచేసుకున్న ఒడిదుడుకులు ఈ ర్యాలీకి ప్రధాన కారణాలుగా నిలిచాయి.ఐటీ షేర్లలో ఎత పెరుగుదల నమోదైంది?అక్టోబర్ 16 ఉదయం ట్రేడింగ్ సమయంలో ఐటీ రంగానికి చెందిన ప్రధాన షేర్లలో కొనుగోళ్లు పెరిగాయి.టెక్ మహీంద్రా: సుమారు 7.11% పెరుగుదల ఉండగా, విప్రో దాదాపు 4% పెరుగుదల ఉంది. అలాగే ఇన్ఫోసిస్ సుమారు 3.71% పెరుగుదల, టీసీఎస్: దాదాపు 3.19% పెరుగుదల, అలాగే నిఫ్టీ ఐటీ ఇండెక్స్ ఉదయం ట్రేడింగ్‌లో సుమారు 2.8% లాభంతో ఉంది.టెక్ మహీంద్రా ఫలితాలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహం:టెక్ మహీంద్రా రెండో త్రైమాసిక ఫలితాలు మార్కెట్ అంచనాలను మించడంతో ఆ కంపెనీ షేర్లపై కొనుగోళ్ల ఆసక్తి పెరిగింది. మెరుగైన ఆదాయం, బలమైన డీల్స్ కంపెనీ పనితీరుపై పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచాయి. నివేదికల ప్రకారం.. సెప్టెంబర్ త్రైమాసికంలో కంపెనీ ఏకీకృత నికర లాభం గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 32.74% పెరిగింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 16న షేరు ధర 8%కు పైగా పెరిగినట్లు నివేదించారు.విప్రో ఆదాయం అంచనాలను మించిందివిప్రో షేర్లు కూడా లాభాల్లో ట్రేడయ్యాయి. సెప్టెంబర్ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం విశ్లేషకుల అంచనాలను అధిగమించింది. భవిష్యత్తులో ఆలస్యమైన కొన్ని పెద్ద డీల్స్ ఖరారయ్యే అవకాశాలు ఉన్నాయన్న యాజమాన్య వ్యాఖ్యలు కూడా షేర్లకు మద్దతునిచ్చాయి.అయితే, విప్రో విషయంలో కొన్ని ఆందోళనలు ఇంకా ఉన్నాయి. కొత్త డీల్స్ బుకింగ్స్ తగ్గడం, సమీప కాలంలో ఆదాయ వృద్ధిపై పరిమిత అంచనాలు ఉండటం వంటి అంశాలు కంపెనీ భవిష్యత్తు పనితీరుపై ప్రభావం చూపవచ్చు. అందుకే షేరు ధర పెరిగిందని కంపెనీ సమస్యలన్నీ పరిష్కారమయ్యాయని భావించకూడదు.ప్రపంచ మార్కెట్లలో ూ× కంపెనీఅంచనాలను మించడంతో ఆ కంపెనీ షేర్లపై కొనుగోళ్ల ఆసక్తి పెరిగింది. ల విలువలు, భారీ పెట్టుబడులపై వచ్చే రాబడుల గురించి ఆందోళనలు పెరిగాయి. దీంతో అంతర్జాతీయ టెక్నాలజీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో పెట్టుబడిదారులు భారత ఐటీ కంపెనీల విలువలను, వాటి త్రైమాసిక ఫలితాలను మళ్లీ పరిశీలించడం ప్రారంభించారు. మంచి ఫలితాలు ప్రకటించిన భారతీయ ఐటీ కంపెనీల షేర్లలో కొనుగోళ్లు పెరగడానికి ఇది ఒక కారణమైంది.

కోచ్‌లు నిద్రపోతున్నారా.. చెత్త బౌలింగ్, పరమ చెత్త ఫీల్డింగ్..


ఆ ఇద్దరిని అర్జంటుగా పీకేయండి..!

వెస్టిండీస్‌తో జరిగిన నాల్గవ టీ20 మ్యాచ్‌లో టీమిండియా ఘోర పరాజయం పాలవడంపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు ఓటమికి ఫీల్డింగ్, బౌలింగ్ వైఫల్యాలే ప్రధాన కారణాలని ఆయన స్పష్టం చేశారు. సిరీస్‌లో రెండో టీ20 మ్యాచ్‌లో ఈ రెండు సమస్యలే నాల్గవ మ్యాచ్‌లోనూ పునరావృతమయ్యాయని గవాస్కర్ పేర్కొన్నారు.భారత జట్టు బ్యాటింగ్‌లో సంజు శాంసన్ హాఫ్ సెంచరీ, తెలుగు కుర్రాళ్లు తిలక్ వర్మ (43), నితీష్ కుమార్ రెడ్డి (41), అభిషేక్ శర్మ (29) పరుగులతో పోరాడినప్పటికీ, 248 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించలేకపోయారు. ముఖ్యంగా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (16), ఇషాన్ కిషన్ (6), నమన్ ధీర్ (0), అక్షర్ పటేల్ (3) వంటి కీలక బ్యాట్స్‌మెన్ పూర్తిగా విఫలమయ్యారు. అయితే చివరి వరకు పోరాడినప్పటికీ జట్టు గెలవలేకపోవడానికి ప్రధాన కారణం టీమిండియా బౌలింగ్, ఫీల్డింగ్ వైఫల్యమే అని గవాస్కర్ విశ్లేషించారు.అందివచ్చిన క్యాచ్‌లను అందుకోలేకపోవడం, సరైన లెంగ్త్‌తో బౌలింగ్ చేయలేకపోవడం, అందుకు తగ్గ వ్యూహాలు, బౌలర్లకు కెప్టెన్ నుంచి సూచనలు లేకపోవడం మ్యాచ్ ఓటమికి కారణమయ్యాయి. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బౌలర్లు దారుణంగా పరుగులు ఇస్తున్నప్పటికీ, వారి దగ్గరికి వెళ్లి సలహాలు ఇవ్వకపోవడంపై విమర్శలు వస్తున్నాయని గవాస్కర్ అన్నారు. స్వదేశంలో ఆడుతున్నప్పటికీ బౌలింగ్‌లో నియంత్రణ లేకపోవడంపైనా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. మయాంక్ యాదవ్ ఏకంగా నాలుగు ఓవర్లలో 50కి పైగా పరుగులు సమర్పించుకోగా, నమన్ ధీర్ వేసిన ఒకే ఓవర్‌లో 19 పరుగులు ఇచ్చారు. డెత్ ఓవర్లలో సరిగ్గా బౌలింగ్ చేయలేకపోవడం వెస్టిండీస్ భారీ స్కోరు సాధించడానికి దోహదపడింది.

ఖాతాదారుడు, నామినీ ఇద్దరూ మరణిస్తే బ్యాంకులోని డబ్బు ఎవరికి దక్కుతుంది?



ఈ రోజుల్లో బ్యాంకు ఖాతా కేవలం డబ్బును దాచుకోవడానికి మాత్రమే ఉపయోగపడదు. దీనిని ప్రభుత్వ పథకాల చెల్లింపులు, జీతాలు, రుణ వాయిదాలు, ఆన్‌లైన్ లావాదేవీల కోసం కూడా ఉపయోగిస్తారు. బ్యాంకు ఖాతా తెరిచేటప్పుడు, మనం ఒక నామినీ పేరును ఇస్తాము. ఖాతాదారుడు మరణించిన సందర్భంలో ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకునే ప్రక్రియను సులభతరం చేయడమే నామినీని నియమించడం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశ్యం.

నామినీ మరణించిన సందర్భంలో..

అయితే ఖాతాదారుడు, నామినీ ఇద్దరూ మరణిస్తే ఏమి జరుగుతుంది? అటువంటి పరిస్థితిలో బ్యాంకులోని డబ్బు దానంతట అదే ప్రభుత్వానికి చెందదు. చట్టబద్ధమైన వారసులు సరైన చట్టపరమైన ప్రక్రియను అనుసరించి ఈ డబ్బును క్లెయిమ్ చేసుకోవచ్చు. వారసుడు ఎవరనేది, అతనికి ఎంత అధికారం ఉందనేది ఆయా చట్టాలు, వీలునామా, కుటుంబ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.

బ్యాంకులో డబ్బు:బ్యాంకు నుండి డబ్బు పొందే ప్రక్రియను సులభతరం చేసే వ్యక్తిని నామినీ అంటారు. కానీ అతను నామినీ అయినంత మాత్రాన ఆ డబ్బుకు పూర్తి యజమాని అయిపోడు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) మార్గదర్శకాల ప్రకారం, ఒక బ్యాంకు నామినీకి డబ్బు చెల్లించినప్పుడు, చట్టబద్ధమైన వారసుల హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా ఆ మొత్తాన్ని స్వీకరిస్తున్నట్లు బ్యాంకు స్పష్టం చేయాలి.వారసత్వ హక్కులు:బ్యాంకు నుండి డబ్బును క్లెయిమ్ చేయడానికి ఏ పత్రాలు అవసరం? సాధారణంగా మరణించిన ఖాతాదారుని మరణ ధృవీకరణ పత్రం, క్లెయిమ్ చేసేవారి గుర్తింపు, చిరునామా రుజువు, బ్యాంకు క్లెయిమ్ ఫారం, చట్టబద్ధమైన వారసుని రుజువు అవసరం. అవసరాన్ని బట్టి, బ్యాంకు వారసత్వ ధృవీకరణ పత్రం, కుటుంబ సభ్యుల గురించిన సమాచారం, మరణ ధృవీకరణ పత్రం లేదా నష్టపరిహార పత్రం అడగవచ్చు. అయితే, ఈ పత్రాలన్నీ ప్రతి సందర్భంలోనూ తప్పనిసరి కాదు.మరణ ధృవీకరణ పత్రంఖాతాలోని మొత్తం బ్యాంకు విధానాలు, వారసుల మధ్య వివాదాలు మరియు వీలునామాలను బట్టి అవసరమైన పత్రాలు మారవచ్చు. నామినేట్ చేయని ఖాతాల క్లెయిమ్‌ల విషయంలో వారసులను అనవసరంగా వేధించవద్దని, సరైన విధానం ప్రకారం చెల్లింపులు చేయాలని రిజర్వ్ బ్యాంక్, బ్యాంకులను ఆదేశించింది. అందువల్ల, ముందుగా సంబంధిత బ్యాంకు శాఖను సందర్శించి, అవసరమైన పత్రాల ఖచ్చితమైన జాబితాను పొందడం ఎల్లప్పుడూ మంచిది.

టీ20 క్రికెట్ హిస్టరీలోనే తొలి టీంగా వెస్టిండీస్ భారీ రికార్డ్.

అందువల్ల టాప్-5 క్రమం విషయంలో మీ సమాచారం సరైనదే: వెస్టిండీస్, భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా.



: టీ20 క్రికెట్ అంటేనే భారీ షాట్లు, సిక్సర్ల వర్షం. ఈ ఫార్మాట్‌లో ఆరంభం నుంచే పవర్ హిట్టింగ్‌కు పేరుగాంచిన వెస్టిండీస్ (ఔవర్ ×అఎఅవం) ఇప్పుడు దాన్ని గణాంకాల్లోనూ నిరూపించింది. ఇండోర్‌లో భారత్‌తో జరిగిన మూడో టీ20×కి ముందు అందుబాటులో ఉన్న గణాంకాల్లో వెస్టిండీస్ 1,997 సిక్సర్లతో అగ్రస్థానంలో ఉంది. భారత్ 1,989 సిక్సర్లతో రెండో స్థానంలో ఉంది. ఈ గణాంకాలు వెస్టిండీస్, భారత్ మధ్య సిక్సర్ల పోటీ ఎంత దగ్గరగా ఉందో చూపిస్తున్నాయి. ఇండోర్ మ్యాచ్‌లో వెస్టిండీస్ 2,000 మార్క్‌ను దాటడంతో కొత్త చరిత్ర నమోదైంది.ఇక్కడ 1,997/1,989/1,585 వంటి బేస్ గణాంకాలు అందుబాటులో ఉన్న సమగ్ర గణాంక పట్టిక నుంచి తీసుకున్నవి; వెస్టిండీస్, భారత్ 2026లో ఆ తర్వాత ఆడిన మ్యాచ్‌లతో తాజా సంఖ్యలు మారాయి. పాత పట్టికలో ఇంగ్లండ్ 1,406, ఆస్ట్రేలియా 1,400 సిక్సర్లతో తదుపరి స్థానాల్లో ఉన్నాయి.

వెస్టిండీస్ ఎందుకు ముందుంది?

వెస్టిండీస్ బ్యాటింగ్ సంస్కృతిలోనే పవర్ హిట్టింగ్ ఒక ప్రధాన భాగం. క్రిస్ గేల్, కీరన్ పొలార్డ్, నికోలస్ పూరన్, ఎవిన్ లూయిస్, రోవ్‌మన్ పావెల్ వంటి భారీ హిట్టర్లు ఆ జట్టు సిక్సర్ల సంఖ్యను భారీగా పెంచారు.ముఖ్యంగా నికోలస్ పూరన్ వెస్టిండీస్ తరఫున టీ20×ల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా నిలిచాడు. 2024 టీ20 ప్రపంచకప్‌లోనే అతడు క్రిస్ గేల్‌ను అధిగమించి వెస్టిండీస్ తరఫున

గ్యాస్ బిల్లు పెరగనుందా? పీఎన్‌జీలో హైడ్రోజన్.. కేంద్రం కొత్త ప్రతిపాదన ఏంటి?



దేశంలో పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలిపే ప్రయోగాన్ని అమలు చేశారు. అదే సమయంలో వంటగ్యాస్‌లో మార్పు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. గల్ఫ్ యుద్ధ సంక్షోభాన్ని అధిగమించడానికి ప్రభుత్వం ఒక పెద్ద అడుగు వేయాలని యోచిస్తోంది. దీనికి అనుగుణంగా, స్వచ్ఛమైన ఇంధనం కోసం దేశీయ పైప్‌లైన్ గ్యాస్ (పీఎన్‌జీ)లో 5 శాతం వరకు హైడ్రోజన్ గ్యాస్‌ను చేర్చడానికి పెట్రోలియం, సహజ వాయు నియంత్రణ బోర్డు (పీఎన్‌జీఆర్‌బీ) ఒక కొత్త ముసాయిదాను సిద్ధం చేసింది.

ఈ ప్రతిపాదనలో ఏముంది? భారతదేశం ఇంధనం, సహజ వాయువు కోసం దిగుమతులపై ఆధారపడి ఉంది. దిగుమతులపై దేశ ఆధారపడటాన్ని తగ్గించడానికి, స్వచ్ఛమైన ఇంధనం కోసం ప్రభుత్వం ఒక కొత్త ప్రయోగాన్ని ప్రయత్నించాలనుకుంటోంది. పిఎన్‌జిఆర్‌బి (ూచీ+=దీ) కొత్త ముసాయిదా ప్రకారం, దేశీయ పైప్‌లైన్ గ్యాస్‌లో సహజ వాయువుతో గరిష్టంగా 5 శాతం హైడ్రోజన్‌ను కలపవచ్చు. ఈ ముసాయిదాపై నవంబర్ 11 వరకు సూచనలు, అభ్యంతరాలను ఆహ్వానించారు.గ్యాస్ బిల్లు తగ్గుతుందా?సహజ వాయువుతో పోలిస్తే హరిత హైడ్రోజన్ ధర ఎక్కువ. అందువల్ల ఈ ప్రతిపాదన ప్రకారం గ్యాస్ కంపెనీలపై అదనపు భారం పెరగవచ్చు. ఒకవేళ కంపెనీలు ఈ భారాన్ని వినియోగదారులపై మోపితే, రాబోయే రోజుల్లో పీఎన్‌జీ దేశీయ గ్యాస్ బిల్లు పెరుగుతుంది. ద్రవ్యోల్బణం తీవ్ర ప్రభావాన్ని వినియోగదారులే భరించాల్సి ఉంటుంది. ఇది ఇంకా ముసాయిదా దశలోనే ఉంది. కానీ దీనిని అమలు చేయాలని నిర్ణయిస్తే, అది ఎంతవరకు ఆచరణ సాధ్యమవుతుందనేది ప్రశ్న. ఇథనాల్‌ను అధికంగా వాడటంపై పౌరుల ఆగ్రహాన్ని ప్రభుత్వం ఇప్పటికే చవిచూసినప్పటికీ, మరో విషాన్ని ఎందుకు పరీక్షిస్తోందని ప్రశ్న తలెత్తుతోంది.భద్రతా, సాంకేతిక సవాళ్లు ఏమిటి?

హైడ్రోజన్ అత్యంత మండే స్వభావం గల వాయువు. అందువల్ల దీనిని గృహ అవసరాలకు ఉపయోగించేటప్పుడు అత్యంత జాగ్రత్త అవసరం. ూచీ+ నెట్‌వర్క్‌లోని పైపులు, పరికరాలు, పీడన నియంత్రణ వ్యవస్థలు ఈ కొత్త మార్పును తట్టుకోగలవా? ఇది కూడా ఒక పెద్ద ప్రశ్న. ఈ ప్రతిపాదన ఆమోదం పొందిన తర్వాత, దీనిని వాస్తవంగా అమలు చేయడానికి రెండు నుండి మూడు సంవత్సరాలు పట్టే అవకాశం ఉంది.

ప్రజా అక్షర న్యూస్
TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

రెండు మూడు సినిమాలతో కనిపించకుండా మాయం అయ్యింది.



తెలుగు సినీ పరిశ్రమలో కొంతమంది నటీనటులు తమ అందం, అభినయంతో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటారు. అయితే వరుసగా సినిమాలు చేసినప్పటికీ, కొంతకాలం తర్వాత వెండితెరకు దూరమవుతుంటారు. అలాంటి నటీమణుల్లో ఒకరు సలోని. ఒకప్పుడు తెలుగు ప్రేక్షకులను తన అందంతో, నటనతో ఆకట్టుకున్న ఈ భామ.. ముఖ్యంగా సునీల్ హీరోగా నటించిన మర్యాద రామన్న సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అప్పట్లో ఆమెను చూసిన ప్రేక్షకులు ఇప్పుడు ఆమె ఎలా ఉందో తెలుసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. కమెడియన్‌గా తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన సునీల్.. ఆ తర్వాత హీరోగా మారి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఆయన హీరోగా నటించిన అందాల రాముడు మంచి గుర్తింపు తెచ్చిపెట్టగా, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించిన మర్యాద రామన్న ఆయన కెరీర్‌లో మరో కీలక చిత్రంగా నిలిచింది. 2010లో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సాధారణ కథకు భిన్నమైన నేపథ్యం, ఆసక్తికరమైన కథనం, కామెడీతో పాటు ఉత్కంఠను కలగలిపిన తీరు ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కమెడియన్‌గా తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన సునీల్.. ఆ తర్వాత హీరోగా మారి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఆయన హీరోగా నటించిన అందాల రాముడు మంచి గుర్తింపు తెచ్చిపెట్టగా, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించిన మర్యాద రామన్న ఆయన కెరీర్‌లో మరో కీలక చిత్రంగా నిలిచింది. 2010లో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సాధారణ కథకు భిన్నమైన నేపథ్యం, ఆసక్తికరమైన కథనం, కామెడీతో పాటు ఉత్కంఠను కలగలిపిన తీరు ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా

ఎలాంటి డైట్ లేదు.. ఇంత ఫిట్‌గా ఉండటానికి కారణం అదే



బాలనటిగా సినీరంగ ప్రవేశం చేసి, ఆ తర్వాత సౌత్ ఇండియన్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న అందాల తార హన్సిక మోత్వానీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అప్పట్లో 'శాకా లకా బూమ్ బూమ్' సీరియల్ తో పాటు తెలుగు, తమిళ చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన హన్సిక, ప్రస్తుతం 34 ఏళ్ల వయసులోనూ అంతే అందంగా, ఫిట్‌గా కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. అయితే ఆమె అంత ఫిట్‌గా ఉండటానికి ఎలాంటి కఠినమైన డైట్ లేదా వర్కౌట్లు ఫాలో అవుతుందనే విషయంపై తాజాగా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.సాధారణంగా నటీమణులు అంటే కఠినమైన డైట్ చార్ట్, గంటల తరబడి జిమ్‌లో కసరత్తులు చేస్తుంటారని భావిస్తారు. కానీ హన్సిక మోత్వానీ మాత్రం తాను ఎలాంటి స్ట్రిక్ట్ డైట్ ఫాలో కానని స్పష్టం చేశారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ రహస్యాన్ని పంచుకుంటూ.. తాను ఫిట్‌గా ఉండటానికి ప్రధానంగా 'పిలేట్స్' వర్కౌట్ ఎక్కువగా చేస్తానని తెలిపారు. శరీరాన్ని వంచడం, ఫ్లెక్సిబిలిటీ పెంచుకోవడం , కోర్ స్ట్రెంత్ కోసం పిలేట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు.సాధారణంగా నటీమణులు అంటే కఠినమైన డైట్ చార్ట్, గంటల తరబడి జిమ్‌లో కసరత్తులు చేస్తుంటారని భావిస్తారు. కానీ హన్సిక మోత్వానీ మాత్రం తాను ఎలాంటి స్ట్రిక్ట్ డైట్ ఫాలో కానని స్పష్టం చేశారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ రహస్యాన్ని పంచుకుంటూ.. తాను ఫిట్‌గా ఉండటానికి ప్రధానంగా 'పిలేట్స్' వర్కౌట్ ఎక్కువగా చేస్తానని తెలిపారు. శరీరాన్ని వంచడం, ఫ్లెక్సిబిలిటీ పెంచుకోవడం , కోర్ స్ట్రెంత్ కోసం పిలేట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు.సాంప్రదాయకంగా జిమ్‌లో చేసే హెవీ వెయిట్ లిఫ్టింగ్ కంటే తన సొంత శరీర బరువుతో చేసే వర్కౌట్లకే హన్సిక ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఉదయాన్నే నిద్రలేచి జిమ్‌కి జాగింగ్ చేస్తూ వెళ్లడం ఆమె దినచర్యలో భాగం. జిమ్‌లో బరువులు ఎత్తడం తనకు బోర్ కొడుతుందని, అందుకే బాడీ వెయిట్ ఎక్సర్‌సైజెస్‌తో పాటు స్విమ్మింగ్, సైక్లింగ్, యోగా వంటి వాటిని తన రొటీన్‌లో చేర్చుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యోగా చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉండటంతో పాటు ఒత్తిడి దూరమవుతుందని ఆమె వెల్లడించారు.

అమ్మాయి, అబ్బాయి ఎవరైనా సరే నచ్చితే పెళ్లి చేసుకుంటా.



తెలుగు ప్రేక్షకులకు నటి స్నిగ్ధ నయని గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. తనదైన నటనతో, విభిన్నమైన హావభావాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె.. సినిమాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ముఖ్యంగా ప్యాంట్, షర్ట్ వేసుకొని మగరాయుడిలా కనిపిస్తూ తనదైన శైలిలో నటించి మెప్పించారు. అయితే ఇటీవల ఆమెకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అందులో ఆమె ఓ అమ్మాయిని పెళ్లి చేసుకున్నట్లుగా కనిపించడంతో నెటిజన్లు రకరకాలుగా చర్చించుకున్నారు. తాజాగా ఈ వీడియోపై స్నిగ్ధ స్పందిస్తూ అసలు విషయం వెల్లడించారు. స్నిగ్ధ నయని అలా మొదలైంది సినిమాతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత మేం వయసుకు వచ్చాం, దమ్ము, ప్రేమ ఇష్క్ కాదల్, 'చందమామ కథలు', 'టైగర్', 'కళ్యాణ వైభోగమే, ఓ బేబీ వంటి చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. తనకు వచ్చిన పాత్రల్లో ప్రత్యేకత చూపిస్తూ మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. ప్రస్తుతం సినిమాల్లో పెద్దగా కనిపించకపోయినా, సింగర్‌గా పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.ఇటీవల స్నిగ్ధ నయని ఓ అమ్మాయిని పెళ్లి చేసుకున్నట్లుగా ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో ఆమె నిజంగానే పెళ్లి చేసుకున్నారా? అంటూ చాలామంది ప్రశ్నలు లేవనెత్తారు. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, ఆ వీడియో వెనుక ఉన్న అసలు విషయాన్ని వివరించారు. చిన్న చిన్న గొడవలకే ప్రేమలో ఉన్నవారు విడిపోతున్నారని, అలా చేయకుండా మంచి

జైలర్ 2 బాక్సాఫీస్ సునామీ.. రజినీకాంత్ తొలి రోజు కలెక్షన్స్ రికార్డులు బద్దలు..



సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా తెరకెక్కిన సంచలన విజయం సాధించిన 'జైలర్' చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన లేటెస్ట్ మూవీ 'జైలర్ 2' (జీఒఅశ్రీవతీ 2). ముందు నుంచి ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంపై టాలీవుడ్, కోలీవుడ్ వర్గాల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. ఈ క్రమంలో అక్టోబర్ 15న ఈ చిత్రం అడియన్స్ ముందుకు వచ్చింది. తాజాగా ఈ సినిమా మొదటి రోజు బాక్సాఫీస్ కలెక్షన్లకు సంబంధించిన అంచనాలు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. రజినీకాంత్ నటనతో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలోని 'కూలీ' చిత్రం తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 151 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి అప్పట్లో సరికొత్త రికార్డు సృష్టించింది. అయితే, ఇప్పుడు 'జైలర్ 2' సినిమా ఆ రికార్డును అధిగమించింది. మొదటి భాగం ఇచ్చిన హైప్ కారణంగా, సీక్వెల్‌పై అంచనాలు తారాస్థాయికి చేరాయి.మొదటి భాగంలో టైగర్ ముత్తువేల్ పాండియన్ పాత్రలో రజినీకాంత్ చూపించిన మాస్ యాక్షన్ , అనిరుధ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాను వేరే లెవెల్‌కు తీసుకెళ్లాయి. ఇప్పుడు 'జైలర్ 2' చిత్రంలో మరింత పవర్‌ఫుల్ యాక్షన్ ఎపిసోడ్స్, హై-వోల్టేజ్ డ్రామా ఉండనున్నట్లు తెలుస్తోంది. సినిమా విడుదలైన మొదటి రోజే వంద కోట్ల క్లబ్‌లో చేరడంతో పాటు, ప్రీ-సేల్స్ ద్వారా సరికొత్త సంచలనాలు సృష్టించడానికి ఈ చిత్రం సిద్ధమవుతోంది.
నివేదికల ప్రకారం ఈ సినిమా తొలిరోజే రూ. 100 కోట్లకు పైగా వసూలు చేస్తుందని సినీ పరిశ్రమ నిపుణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాతో బాక్సాఫీస్ వద్ద రజినీకాంత్ మరోసారి తన స్టామినా ఏంటో నిరూపించనున్నారు.ఈ వసూళ్లపై క్లారిటీ రావాలంటే నిర్మాణ సంస్థ అయిన సన్ పిక్చర్స్ చేసిన ప్రకటనలోనే ఉంది. రజినీకాంత్ గత చిత్రం 'కూలీ'ని కూడా సన్ పిక్చర్స్ నిర్మించిందన్నది గమనార్హం.

నవరసాలు పండిస్తున్న ఆ కంటెస్టెంట్.



అంచనాలకు తగ్గట్టుగానే బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 రసవత్తరంగా, ఆసక్తికరంగా సాగుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో ఇప్పటికే సక్సెస్ ఫుల్ గా ఐదు వారాలు కంప్లీట్ చేసుకుంది. ఇక ఆరోవారం కూడా దాదాపు ఎండింగ్ కు వచ్చేసింది. ఇక మొదటి వారంలో చైత్ర, చరణ్ ఎలిమినేట్ అయ్యారు. అయితే వీరిలో చరణ్ మళ్లీ రీఎంట్రీ ఇచ్చాడు. రెండో వారంలో కృష్ణుడు బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వచ్చేశారను. మూడవ వారం ఎలిమినేషన్ లేకపోయినా వైల్డ్ కార్డు ద్వారా అదే వారం హౌస్ లోకి అడుగుపెట్టిన మిథిలేష్ రెడ్డి బిగ్ బాస్ ఇచ్చిన రూ. 15 లక్షల క్యాష్ ప్రైజ్ తీసుకొని బయటకు వెళ్లిపోయాడు. ఇక నాలుగవ వారం సృష్టి ఎలిమినేట్ కాగా, ఐదవ వారం చరణ్, అపూర్వ ఇద్దరూ ఎలిమినేట్ అయ్యి బయటకు వెళ్లిపోయారు. ఇక ఆరోవారం ఎలిమినేట్ అవుతారన్న దానిపై ఆసక్తి నెలకొంది. మరోవైపు బిగ్ బాస్ టాప్- 5 కంటెస్టెంట్స్ ఎవరు? కప్పు ఎవరు గెలుస్తారు? అన్న విషయాలపై చాలా మంది తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బిగ్ బాస్ సీజన్ 2 విన్నర్ కౌశల్ మండా బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 విన్నర్ ఎవరన్నదానిపై ఒక వీడియో రిలీజ్ చేశాడు.
ఈ వీడియోలో మాట్లాడిన కౌశల్ ఇప్పుడే బిగ్ బాస్ తెలుగు సీజన్ 110 విన్నర్ ఎవరో గెస్ చేయడం చాలా కష్టతరమైన విషయం అని తెలిపారు. ఎందుకంటే ఆడియన్స్ ఎప్పుడు ఎవరికీ ఎలా కనెక్ట్ అవుతారో ఎవరికి తెలియదని తెలిపారు. అయితే మనం ఏదైనా ఒక వీడియో చేస్తే ఆ వీడియో కింద వచ్చే కామెంట్ల ద్వారా మాత్రం మనం టాప్ ఫైవ్ కంటెస్టెంట్లను గెస్ చేయవచ్చని కౌశల్ అంచనా వేశాడు. ఇటీవల తాను పెట్టిన ఒక వీడియో కింద దాదాపు ఒక వెయ్యి వరకు త్రిగుణ్, రోహిత్ గురించే కామెంట్లు వచ్చాయని రోహిత్ వెల్లడించాడు. 'నా అభిప్రాయం ప్రకారం టాప్ 5 కంటెస్టెంట్లుగా త్రిగుణ్, రోహిత్ ఉంటారు. హౌస్ లో కంటెస్టెంట్ గా కొనసాగుతున్న త్రిగుణ్ ప్రస్తుతం నవరసాలు పండిస్తూ తనదైన శైలిలోనే దూసుకుపోతున్నాడు. ఇక కామన్ మ్యాన్ క్యాటగిరిలో భాగంగా హౌస్ లోకి అడుగు పెట్టిన రోహిత్ కూడా టాప్ 5 కంటెస్టెంట్లలో ఒకరుగా ఉంటాడు. అయితే రోహిత్ ఇటీవల ఓ లవ్ ట్రాక్ కారణంగా కాస్త లవ్ లో ఎక్కువగా ఇన్వాల్వ్ అయ్యారేమననిపిస్తోంది. తన సోషల్ లైఫ్ ని కాస్త బ్యాలెన్స్ చేసుకొని గేమ్ మీద కాన్సన్ట్రేషన్ చేస్తే రోహిత్ టాప్ ఫైవ్ లో కచ్చితంగా ఉంటాడు.

అప్పట్లో ఊపేసింది.. ఇప్పుడు కనిపించకుండా మాయం అయ్యింది



తెలుగు సినీ పరిశ్రమలో కొందరు హీరోయిన్లు తక్కువ సినిమాలే చేసినా ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటారు. అందం, అభినయంతో పాటు తెరపై తమదైన ముద్ర వేస్తారు. అలాంటి నటీమణుల్లో ఒకరు కామ్నా జెర్మలానీ. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస అవకాశాలతో సందడి చేసిన ఈ బ్యూటీ.. గోపీచంద్ హీరోగా నటించిన 'రణం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. అయితే కొంతకాలం పాటు సినిమాల్లో కనిపించిన ఆమె.. ఆ తర్వాత అనూహ్యంగా వెండితెరకు దూరమయ్యారు. ఇంతకీ ఇప్పుడు ఆమె ఎలా ఉన్నారు? ఏం చేస్తున్నారు? గోపీచంద్ కెరీర్‌లో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న చిత్రాల్లో 'రణం' ఒకటి. అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇందులో గోపీచంద్ సరసన కామ్నా జెర్మలానీ హీరోయిన్‌గా నటించారు. తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకర్షించిన ఆమెకు ఈ చిత్రం మంచి గుర్తింపును తీసుకొచ్చింది. ఈ సినిమా తర్వాత కామ్నా పేరు టాలీవుడ్‌లో బాగానే వినిపించింది. అయితే 'రణం' మాత్రమే కాకుండా ఇతర తెలుగు సినిమాల్లోనూ ఆమె నటించారు. అల్లరి నరేష్‌తో కలిసి 'బెండపప్పారావు ఆర్.ఎం.పి.' సినిమాలోనూ కనిపించారు. గోపీచంద్ కెరీర్‌లో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న చిత్రాల్లో 'రణం' ఒకటి. అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా